# గాడిద బొమ్మ



మా పెద్ద బావ రవి – అతనే నాకు చిన్నప్పుడు నాస్తికత్వం, హేతువాదం, శ్రామిక విప్లవంలో నమ్మడం నేర్పాడు–

ఈ మధ్య దిగజారిపోతున్నాడని దాఖలాలు కనిపిస్తున్నాయి. పది రోజుల క్రితం అతను 'మామగారి కోసం' అంటూ ముఖేష్, ఎం.ఎస్. ఘంటసాల, సుధీర్ ఫడ్కే వాళ్ళు పాడిన భక్తిగీతాల కాసెట్లు నలభై ఆరు, సోనీ టేప్ రికార్డరూ పంపినప్పుడే నాక్కొంచెం అనుమానం కలిగింది. ఈ రోజు బావ రాసిన ఉత్తరంతో నిజం తెలిపోయింది.

ఆ ఉత్తరం మూడో పేజీలో "....అసలు దేవుడున్నాడని ప్రూవ్ చెయ్యడం కోసమే స్పినోజా హేతువాదాన్ని కనిపెట్టాడు. అంచేత దేవుడు లేడనే వాళ్ళెవరూ హేతువాదులు కాలేరు నిజానికి నా నాస్తికత్వం భగవంతుని మీద పగ— భగవంతుడు తాను కోరింది తీర్చలేదని ఏడుపుతో వచ్చినది.... నాకు శ్రీశ్రీశ్రీ శక్తియోగి మహారాజ్ (సహస్రతేజ్) వారి ఆశీర్వాదం, కరుణ లభించాక మా బొమ్మల బిజినెస్ దివ్యంగా సాగుతోంది. క్లబ్‌లో చేరి చురుకుగా అన్నింట్లోనూ పాల్గొంటున్నాను ... మీ అక్కకి, పాపాయికి నగలు చేయించాను...." అంటూ రాశాడు బావ.

నెలజీతం చాలక ఈ మధ్య ఒక టోయ్ బిజినెస్‌లో వాటా తీసుకున్నాడు. కాని, పెట్టుబడి తక్కువై లాభం అనటం లేదనే వాడు తను ఇప్పుడు శ్రీ శ్రీ శ్రీ అదేదో మహరాజ్ గారి దయవల డబ్బులు గిడుతున్నాయిట- మంత్రాలకి చింతకాయలు రాలినట!

నేను ఉత్తరం సాంతం చదివి పిడికిలి బిగించి గాలిలో ఊపుతూ పళ్ళు పటపట కొరుకుతుండగా నాన్న వచ్చి "చాల్లేరా: పళ్ళూడిపోతే కొత్తవి కట్టించే స్తోమతు లేదు మనకి. పేదవాని కోపం పెదవికి చేటు అన్నారే కాని బక్కవాని కోపం పళ్ళకి చేటు అనాల్సింది" అని తన జోక్‌కి తనే హహహ అంటూ నవ్వి ముక్తాయింపుగా టేప్ రికార్డర్ ఆన్ చేశాడు "జ్యోత్ సే జ్యోత్ జలాతే చలో, ప్రేమ్‌కీ గంగా బహాతే చలో" అని ముఖేష్ మహోద్రేకంతో పాడుతుంటే అతనూ నాన్నపక్షమై నన్ను వెక్కిరిస్తున్నట్లు ఫీలయ్యాను. ఈ భక్తి టేప్ రికార్డర్ వచ్చాక నాన్న నిద్దట్లో కూడా దాన్ని విడవటం లేదు. ఎవరితోనైనా వాదన వస్తే ఆయన తన మాటలు చెప్పేసి వెంటనే టేప్ ఆన్ చేసి" దీనికి నీ జవాబేమిటి' అన్నట్లు విజయగర్వంతో చూస్తున్నాడు. పాటల వల్ల ఆయన బి. పి. పది పాయింట్లు తగ్గిందని అమ్మ మురిసిపోతోంది కాని, ఆయన వరస నాకేం నచ్చడంలేదు.

నేను నిరసన ప్రకటిస్తూ పోస్టాఫీస్ దాకా వాకౌట్ చేసి ఓ కార్డుకొని 'మూఢ నమ్మకాలు మంచివి కావు' అని రాసి సంతకం కూడా పెట్టకుండా బావకి పోస్ట్ చేశాను. తిరుగుటపాలో అతనూ అలాగే రాశాడు 'మూఢ నమ్మకం పష్టీ విభక్తిని ఇంకా తీవ్రంగా, ఎర్రసిరాతో, ' .తం ప్రజల మత్తుమందు.' అని నేను రాశాను. జవాబుగా 'మార్క్సిజం గోడరాతల్నించి నేర్చుకుంటే ఇదే బాధ మార్క్స్ కొటేషన్ పూర్తిగా చదువు' అని బావ రాసేసరికి. ఇది ఉత్తరాల్తో అయ్యేపనికాదు ఎదట నిలబడి నాలుగూ దులిపేస్తే తప్ప ఇతని దుమ్ము వదలదు. అని నిశ్చయించుకుని.



'ఎత్తండీ! కాకరపువ్వొత్తులు!'
చిత్రం : కుసుమ శ్యామమోహనరావు, అమలాపురం

'దసరాకి వస్తున్నా' అని రాశాను.

* * *

నేను వాల్తేర్ స్టేషన్‌లో దిగి నడుస్తుండగా అక్క, బావ ఎదురొచ్చారు. నేను మాట్లాడకుండా కోపంగా బావ కళ్ళలోకి చూశా. కాని అర్థంకాక అతను హాయిగా ఇకిలిస్తూ 'స్వాగతం!' అన్నాడు. అక్క నా తల నిమురుతూ "ఎందుకలా ఈ వాలకం ఏమిట్రా?" అంది ప్రేమగా. బావ నా సూట్‌కేస్ అందుకొని "ఈ రోజుల్లో యువతరం అంటే ఇదే. వీళ్ళే ఈ సమాజాన్ని మార్చేవాళ్ళు. నీ తమ్ముడు నీరసంగా వున్నాడని మోసపోకు సుగువా; అమ్మో. దేవాంతకుడితను:" అని సీరియస్‌గా చెప్తుంటే నేనేదో అనబోయి ఊరుకున్నాను.

ఆటో ఎక్కాం.

దారిలో ఒక కోటలాంటి భవంతి కనపడింది. జెయిళ్ళకి పనికొచ్చేటంత ఎత్తైన గోడలు, పెద్ద పెద్ద స్టీల్‌గేట్లు, 'ఓం' అని రాసివున్న ఎర్రజెండాలు.

అక్కడ ఆటో ఆపించి దిగాడు బావ. ఆ గేట్లు మూసి వుంటం గమనించి. అంతకుముందే ఖరీదైన కారులో వచ్చి ఆ గేటుకి సాష్టాంగ నమస్కారాలు చేస్తున్న ఒక కుటుంబాన్ని పలకరించి. రెండు చేతుల్తో తన రెండు చెవులూ (కుడి చేతో ఎడమ చెవీ, ఎడమ చేత్తో కుడి చెవీ, పట్టుకుని కళ్ళు మూసుకున్నాడు. అలాగే మూడు గుంజీలు తీసి మూడుసార్లు లెంపలు వాయించుకున్నాడు మనస్సులోనే ఏదో గొణిగి, గేట్లకి మళ్ళీ నమస్కరించి.



"అక్కా ఏమిటే ఇదంతా" అన్నాను నా గొంతు నాది కానట్టు రాజబాబు బాలూకి ప్లేబాక్ పాడుతున్నట్లు. జలుబు చేసిన కాకి మైక్ ముందు మాట్లాడినట్లు నాకే విచిత్రంగా ధ్వనించింది

"శక్తి బాలయోగి గారి ఆశ్రమం అది. అంటే మెయిన్ బ్రాంచిలే. మీ బావ ఆయన భక్తుడు. కాని ఇలా రోడ్డు మీద గుంజీలు తీయటం ఇదే మొదలు — నిన్ను ఇంప్రెస్ చేయటానికేమో." అంది అక్క.

ఇంటికెళ్ళి కాఫీ తాగాక కాని నా రెండో ప్రశ్న వెలువడలేదు. "బావకి పిచ్చెక్కిందా?"


"కాని మిగతా విషయాల్లో బాగానే-ఆ మాట కొస్తే మునుపటికన్నా బెటర్‌గా ఉన్నారు. ఈ శక్తియోగి పిచ్చిమాత్రం నానాటికీ పెరుగుతోంది.... ఈ యోగిది మన ఊరే తెలుసా" అంది అక్క.

"ఇతన్ని మన వూరే. పన్నెండేళ్ళ వల్లకాట్లో రావిచెట్టుకింద కళ్ళు మూసుక్కూర్చున్నాడు. తపస్సు కాదు. వల్లకాడూ కాదు. కొంగజపం అనేవాడు నాన్న. ఆ సంగతి భక్తులద్వారా విని ఓ రోజున తెగ తాగేసి తుపాకీ తీసుకుని కారులో మనింటికొచ్చాడు యోగిగారు. నువ్వు, చిన్నక్కా బాగా చిన్నవాళ్ళప్పుడు! నేనూ, అమ్మా మాత్రం భయంతో వణికిపోతున్నాం. నాన్న నిర్భయంగా వీధిలోకి వెళ్ళి యోగిగార్ని ఆహ్వానించాడు."

"ఆయనకి భయం వేయలేదా?"

"భయానికేం లోటు! కాని రాజబాబు భీముడి వేషం వేస్తే ఎవరికేనా భయమేస్తుందా? అలా అయిందన్న మాట. యోగిగారు తుపాకి గురిపెట్టి ఆవేశంతో ఆడిపోతున్నాడు. నాన్న మెట్లు దిగివెళ్ళి "మీకు కోపం వస్తేచాలు ముల్లోకాలూ మసి అయిపోతాయిటగా. ఈ తుపాకీ ఎందుకు మీకు? పైగా తుపాకీ గొట్టం మీ వేపూ మడమ నా వేపూ పెట్టారు. తుపాకీ పేలిస్తే గుండు ముందు మీకు తగిలి వీలుంటే వెనకాలున్న మీ భక్తుడికి తగులుతుంది." అన్నాడు. తుపాకీ కిందపడింది దాంతోబాటు యోగిగారు పడబోతుంటే భక్తులు ఆపేశారు. కార్లో పడుకో పెట్టారతన్ని. కారు వైజాగ్ చేరేదాకా ఆగలేదుట...." అని నవ్వింది అక్క.

"చూశావా మా గురువుగారి మహత్తు ఆ కారు వైజాగ్ వెళ్ళేదాకా ఆగలేదంటే అర్థమేమిటి? పెట్రోల్‌ని మించిన శక్తి యేదో దాన్ని నడిపించింది! ఆ మిరకిల్‌తోనే వైజాగ్ ఆయనకు మోకరిల్లింది."



అన్నాడు బావ భక్తి పారవశ్యంతో.

"పెట్రోల్‌కి బదులు సారాయి ఇంధనంగా వాడచ్చుని మొన్న పేపర్లో చదివాను" అక్క చెప్పింది.

"ఎగ్జాక్ట్లీ! సైంటిస్టులూ, ఇంజనీర్లూ ఈ ఉపాయాన్ని మా గురువునించే నేర్చుకున్నారు. అదే నేననేది."


శ్రీశ్రీ యుగం అంతరించిందని ప్రవచించిన ఓ అ. కవిగారిని 'జగదేక మూర్ఖుడ'ని కీర్తిస్తూ కరపత్రం వేశారు కొందరు. వాళ్ళకి బావతో పరిచయం లేదు. ఉంటే ఇతనికే అగ్ర తాంబూలం ఇచ్చేవారు.

నేను బావకి ఈ సువార్త చెప్పబోతుంటే వీధిలోఒక ఇంపోర్టెడ్ కారొచ్చి ఆగింది. ఓ పెద్దమనిషి దిగి మా ఇంట్లోకి వచ్చాడు. బావ సగౌరవంగా లేచి నిలబడ్డాడు. వాళ్ళిద్దరూ "జై శక్తి మహరాజ్" అంటే. "జై జై శక్తి మహరాజ్" అంటూ గ్రీట్ చేసుకున్నారు. నేనూ, అక్కా లోపలి గదిలోకెళ్ళాం.

అక్క వివరించింది. "ఆయనే సేఠ్ బాలకృష్ణజీ కోటీశ్వరుడు. యోగిగారి ప్రియభక్తుడు. కాఫీ తాగడు." నేను మూతి ముడుచుక్కూర్చోవటం గమనించి బుజ్జగింపుగా అక్క ఈ కథ చెప్పింది.

డబ్బులు చాలక అక్కని సినిమాలకీ, పిక్నిక్‌లకీ తీసుకెళ్ళేవాడు కాదు బావ. శక్తియోగి ఆశ్రమానికివెళ్దామని సజెస్ట్ చేసింది అక్క.... వాళ్ళిద్దరూ కాలినడకన వైజాగ్ గాలిని పీల్చుకుంటూ వెళ్ళారు.

ఆశ్రమం పెద్ద కోటలా వుంది. ఏభై లక్షలు చేస్తుందిట. కాంపౌండ్ అంతా జనంతో కలకల లాడుతోంది. వికసిత వదనాలు రంగు రంగుల దుస్తులూ ధరించిన ఆడవాళ్ళు, చిగురించిన తెలియని ఏ



ఆశల మైకంతోనో తేలిపోతన్న మగ వాళ్ళు! అందరూ గుమిగూడిన ఆదృశ్యం మనోహరంగా, ఒక పూలతోటలా కనిపించింది. ఒక పెద్దగదిలో ఒలికిన సెంటు బొట్టు సుగంధం మనం రాసుకోపోయినా మన ముక్కుకి ముద్దుగా హత్తుకున్నట్లు ఏదో పవిత్ర భావం అంతటా అలుము కుంది. డబ్బు గొడవలూ, అనారోగ్యాలూ, కష్టాలు, క్రూరత్వం ఇవేమీ లేని మరేదో లోకంలో దేవతల దేశంలో హనీమూన్ కి వెళ్ళినవధువులా మురిసిపోయింది అక్క. అందరూ ఒక్కసారే మాట్లాడేస్తున్నా నిశ్శబ్దంగా వుంది. ఇస్మాయిల్ చెప్పినట్లు కలలో వినపడే సంగీతంలా ఆ నిశ్శబ్దం పాడుతోంది— మెహిదీ హసన్ గొంతులోని గుండె నిస్సారుప్పిల్లా........

అంతలో యోగిగారి రాక ప్రకటించారు.

శక్తి యోగిని చూసి అక్క తన కళ్ళని తను నమ్మలేకపోయింది. పదే పదే చూసింది. సందేహం లేదు. తన చిన్నప్పుడు కారులో వచ్చి నాన్నని తుపాకీతో కాల్చేస్తానని చిందులు తొక్కిన వాడే వీడు ....స్పృహ వచ్చేసరికి ఇంట్లో సోఫాలో పడుకుని వుంది తను. అంతా కలలా వుంది వీధి గదిలో వున్న సేఠ్ రామకృష్ణజీకి (ఆశ్రమం నించి ఆయన కారులోనే ఇంటికి వచ్చారుట అక్కా, బావా) బావ తను కోలుకుందని చెప్పడం మెలు దూరంలోని మాటలా తోచింది. సేఠ్ జీ మాటలూ అలాగే. "…. మిసర్ రవీ, మీ శ్రీమతి మహాభక్తురాలు. యోగి మహారాజ్ ని చూసీచూడ్డంతోనే ఇలా భావ సమాధిలోకి వెళ్ళిందంటే అది పూర్వజన్మ సుకృతమే! నేను కళ్ళారా చూశాను కాని, లేకపోతే నమ్మేవాణ్ని కాను. మహరాజ్ కూడా నాతో అదే అన్నారు. మీ భార్య జన్మజన్మాలుగా తమని ఆరాధిస్తోందని…."

వీధి గదిలోంచి గురుభాయిలా గురుగుణ సంకీర్తన స్థాయి పెరగడంతో అక్క కథ ఆపేసి వినసాగింది.

"శక్తి యోగి మహరాజ్ అవతార పురుషుడు" సేఠ్ జీ.

"కాదు మరీ! సంభవామి యుగే యుగే అంటే అంతేగా" అన్నాడు బావ.

"బాగా చెప్పారు. పాపం పెరిగిపోతే దేవుడే దిగి రావాలి."

"కాదు మరీ! సంభవామి యుగే యుగే అంటే అంతేగా."

"బాగా చెప్పారు. పాపం పెరిగి పోతే దేవుడే…."

"కాదు మరీ! సంభవామి యుగే యుగే ……."

"శక్తి యోగి మహరాజ్ అవతార పురుషుడు."

"కాదు మరీ! సంభవామి యుగే యుగే …."

"బాగా చెప్పారు……."

అరిగిపోయిన రికార్డులా అవే మాటలు తిప్పి తిప్పి కొడుతున్నారు ఇద్దరూ.

నేను నా నిరసన ప్రకటించేలోగా వంటింట్లో పిల్లలు కీచుమని అరుస్తూ కొట్టుకోడం, ఏడవడం వినిపించి అక్క అటు పరుగెత్తింది. వాళ్ళని కూకలేసి ఇద్దర్నీ వెంట పెట్టుకు వచ్చింది. ఇద్దరూ జంటకవుల్లా షిఫ్టులేసుకొని ఏడుస్తున్నారు బాబిగాడూ, పాపా.

బాబిగాడు బస్సాట ఆడుతున్న బొమ్మ తనకిమ్మంది పాప; దానికి గాను తొడుగుతానని, అది ఆడపిల్ల కాదని గాడు మొరాయిస్తే జుట్టుపీకి బొమ్మ లాక్కోబోయింది. ఇద్దరూ కొట్టుకున్నారు.

వాళ్ళ ఏడుపు ఆగకపోవడంతో అక్క బావని పిలిచింది. "ఈ బొమ్మ మొగదో, ఆడదో తేల్చండి బాబూ. పిల్లలు రావణా యుద్ధం చేస్తున్నారు." అని ఒక చిన్న కర్రబొమ్మ బావ చేతిలో పెట్టింది. బావ దాన్ని చూడగానే "ఇది వీళ్ళకెలా దొరికింది. ఇదేమన భావి భాగ్యవిధాత" అని జేబులో పెట్టేసుకున్నాడు.

తరువాత "ఈ గాడిదబొమ్మ మొగదో, ఆడదో అనేది మరో గాడిద అడగాల్సిన ప్రశ్న. నీకీ వింత కుతూహలం దేనికి భామా" అని చమత్కరించి, పిల్లలిద్దరికీ చెరో రూపాయి యిచ్చి ఊరుకోపెట్టాడు.

బావ గాడిద బొమ్మని అంత పదిలంగా ఎందుకు దాచాడో నా కర్థం కాలేదు. సరే. శక్తియోగి లాంటి మూర్ఖుణ్ణి ఆరాధించే వాడికి ఇదో లెఖ్ఖా అని ఊరుకున్నాను.

కాని సేఠ్ జీకి పళ్ళ రసం ఇవ్వడానికి నేను వీధి గదిలోకి వెళ్ళేసరికి ఆయనా బావా టీపాయ్ మీద వున్న ఆ గాడిద బొమ్మనే తదేకంగా చూస్తూ ఏదో తీవ్ర చర్చ చేస్తున్నారు.

"…. అనంతకృష్ణని కూడా కాంటాక్ట్ చేశాడు విల్సన్. అనంతకి మీకంటే అనుభవం. పెట్టుబడి కూడా వున్నాయి. ఉన్నపాటున పదివేల పీసెస్ అడిగినా తెల్లారేసరికి సప్లై చేయగలడు. విల్సన్ కీ నెల్లాళ్ళ ఇండియాలో వుండేసరికి డిసెంట్రీ పట్టుకుంది. అమెరికా తిరిగిపోవాలని తొందర పడుతున్నాడు …."


"అనంత కృష్ణ పరమ భక్తుడని విన్నాను. మన గురువు చెప్తే వినడా…." బావ ఆశగా అడిగాడు.

"వినడు. వాడిది ఓ పిచ్చి రకం భక్తి. వాడి గురువూ పిచ్చోడే. వాడికి మహరాజ్ అంటే కన్నెర్ర—పెద్ద ఆశ్రమం వుందని."

"అయితే ఈ బేరం మనకి రాదంటారా? …."

"మహరాజ్ సంకల్పం ఏనాడైనా ఫలమైందా రవీ చక్రం అడ్డేస్తాడు…." సేఠ్ జీ సగర్వంగా చెప్పాడు. అని కొద్ది క్షణాలు ఆలోచించి "పదండి. వెళ్దాం. ముందు పోలీసుకక్లబ్ కి…. త్వరగా బట్టలు మార్చుకోండి." అని తొందర పెట్టాడు.

బావ గబగబా బట్టలు మార్చుకొని "అల్లల్లా వెళ్ళొస్తాం, భోజనానికి లేటవచ్చు



## తత్వమసి

నేటి బ్రతుకులోని నలుపు
గుహలో చీకటిలా
కాటుకను సైతం మరిపిస్తూ
రెండు పద్దుల వ్యాపారిని
గుర్తుకు తెస్తుంది.
అపర దీనజన బాంధవుని
మనసుకద్దం పడుతుంది.

సీతాకోకచిలుకలు కాలేవి
గొంగళిపురుగుల్ని
ఎంత విదిలిస్తే ఏం ప్రయోజనం
వాటి రంగు మారదు.

కైపెక్కినవాడు
నిజం చెపితే మాత్రం
అవి కారుకూతలే అవుతాయి.

నెత్తిమీద పెట్టుకున్నవాడికి
జీవితం బరువే మరి.
పిడికిట్లో పట్టుకున్నవానికి
అది ఎప్పటికీ గులాము!
నాలుకతో నానా తిప్పలుపెట్టేవాని కది
వెట్టి చాకిరీ చేస్తుంది.
మోకాళ్ళపై నిలబడి ప్రార్థిస్తే
వీపుమీద గుద్దీ పారిపోతుంది!

—పరిగి రాధాకృష్ణ

నువ్వు తినేయ్" అక్కతో చెప్పి. "వస్తానోయ్ అరుణతారా! నువ్వు కంగారుపడకు నిజం నిలకడమీద తేలుతుంది. టాటా" అని సేఠ్‌జీ కారెక్కి వెళ్ళిపోయాడు.

నేను ప్రయాణం బడలిక వల్ల నిద్ర పోయాను. లేచేసరికి చీకటి పడుతోంది. మనస్సంతా అలజడిగా వుంది. అక్క ఇచ్చిన దాణా స్వీకరించి వీధిలో పడ్డాను. నాకాళు అనుకోకుండానే కియోగికోటవైపు నడిచాయి. కోట గేటు మూసి వుంది అక్కడే తచ్చాడసాగాను. ఎదురుగా ఉన్న ఇనప్పెట్టెసైజు ఆంజనేయస్వామి గుడికి వచ్చే పోయే భక్తుల్ని లెక్కించగా అయిదు నిమిషాల్లో ముప్పై తొమ్మిది మంది వచ్చారని, పదిహేను మంది వెళ్ళారని తేలింది.

ఇంతలో ఆశ్రమం లోపల్నించి నన్ను చూసిన నాయరు (మా కాలేజీలో స్మగుల్డ్ గుడ్స్ అమ్మేవాడు) గేట్లు తీయించడం. నేను.అతనూ ఆశ్రమ ప్రవేశం చేయడం జరిగాయి.

నాయరుతో అవీ. ఇవీ మాటాడుతూ "స్వామీజీ దర్శనం ఇస్తారా" అన్నాను కనబడితే తిట్టేయాలని! "ఈ రోజు దర్శనం లేదు. మహరాజ్ కొందరు భక్తుల కష్టాలనితీరుసున్నారు. ఈకార్లన్నీ వాళ్ళవే. నమ్మిచెడిన వారు లేరు కదా." అన్నాడు నాయరు.

అక్కడున్న వికసించినపూలమొక్కలు మూఢ విశ్వాసాల పుట్టలా కనిపిసున్నాయి.... ఆకాశం వాటిని చూసి ఏడుసున్నట్లుంది. నాకూ అలాగే వుంది.

అలా అరగంట గడిచాక ఓ చిన్న గుంపు ఆశ్రమంలోంచి బయటకొచ్చింది అందరూ స్పీడుగా మాటాడేస్తున్నారు బావని భుజం తడుతూ, అభినందిస్తూ పొగిడేస్తున్నారు. ఒక్కొక్కళ్ళు కారెక్కుతుంటే వినయంగా షేక్‌హాండిచ్చి థేంక్స్ చెపుతున్నాడు బావ.

వాళ్ళు, వాళ్ళ కార్లూ వెళ్ళిపోయాక బావ నన్ను చూసి గబగబా వచ్చి నన్ను కౌగిలించుకుని వీపు పగిలేలా తట్టసాగాడు నేను బాధ భరించలేక ఎలాగో విదిలించుకున్నాను. "అంతా స్వామీజీ దయ. గాడిదల కాంట్రాక్ట్ మనకే వచ్చిందోయ్. ఎడ్వాన్సు పాతికవేలు చెక్కుకూడా ఇచ్చాడు విల్సన్ ..." అంటూ అమెరికాలో ఒక పార్టీ వాళ్ళు తను చేయించే గాడిగ బొమ్మల్ని ఎన్నికలలో ధరిసారనీ, అనంత కృష్ణ మిలియనేరైనా కాంట్రాక్ట్ తనకి రావడానికి శకియోగి భక్తులంతా సాయపడ్డారనీ అనంత కృష్ణకి తరవాత మరేదో లాభం చూపిస్తాననడంతో అతనూ భక్తుడైపోయాడనీ .... ....

"మీ శక్తి మహరాజ్ వట్టి బోగస్. గాడిద ...." అన్నాను వీధిలోకి వస్తూ. "మీలా ప్రోగ్రెస్‌కి అడ్డు పడే అడ్డ గాడిద మాత్రం కాదు. ఆయన యమా ప్రోగ్రెసివ్! నా బిజినెస్‌ని ఎంత ముందుకు తోశాడు!" అని "ఆంజనేయస్వామిని చూద్దామా అక్కడ పూజారీ. మహంతూ. ప్రీస్టూ ఎవరూ లేరు. అంతా డైరెక్ట్' అన్నాడు బావ.

●

దీపావళి శుభాకాంక్షలతో

సిరీస్

విజయవాడ—520 007

ఔషధముల తయారీలో
నమ్మకమైన సంస